క్లుప్తంగా

వేడుకగా పాండురంగ స్వామి నగరోత్సవం

వేమవరం(భట్టిప్రోలు): మండలంలోని సూరేపల్లి పంచాయతీ వేమవరంలో శ్రీ రుక్మాబాయి సహిత పాండురంగ స్వామి దేవాలయ అష్టమ పునఃప్రతిష్ఠా వార్షికోత్సవం పురస్కరించుకుని స్వామి వారికి ఆదివారం నగరోత్సవం నిర్వహించారు. శనివారం రాత్రి నిర్వహించిన కల్యాణ మహోత్సవంలో పలువురు దంపతులు పాల్గొన్నారు. అర్చకులు ధారా నారాయణమూర్తి పూజా కార్యక్రమాలు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ నిర్వాహకులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

నేడు ఉచిత వైద్యశిబిరం



బాపట్ల: లయన్స్ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్వర్యంలో సోమవారం ఉదయం 8గంటలకు బాపట్ల స్పెషల్ క్లినిక్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని క్లబ్ అధ్యక్షుడు అలపర్తి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం మాట్లాడుతూ రోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. షుగర్ ఉన్నవారు ఏమి తినకుండా రావాలని సూచించారు. టౌన్ కోశాధికారి వంకాయలపాటి హరిబాబు, బీవీఎస్ ఆర్ఎఎస్ శాస్త్రి, ఉషారాణి, సుధాకర్‌గుప్త, గోపాలం రఘుపతిరావు, జి.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లారీ బోల్తా



కొల్లూరు: అతివేగం కారణంగా లారీ బోల్తా కొట్టిన ఘటన మండలంలోని దోనేపూడి శివారు ఆలపాటి నగరం వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. కొల్లూరు నుంచి వెల్లటూరు వైపు ఇటుక లోడ్‌తో లారీ వెళ్తోంది. ఆలపాటినగరం సమీపంలోని భారీ మలుపు వద్ద డ్రైవర్ అధిక వేగంతో లారీని తిప్పేందుకు ప్రయత్నించడంతో అదుపు కోల్పోయి తెనాలి–రేపల్లె రహదారిపై బోల్తా కొట్టింది. లారీ రోడ్డుకు అడ్డుగా పడిపోవడంతో.. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రమాదం నుంచి లారీ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

అద్దేపల్లిలో జనవరి పండుగ వేడుకలు



అద్దేపల్లి(భట్టిప్రోలు): అద్దేపల్లిలోని క్రీస్తు లూథరన్ చర్చి ఆధ్వర్యంలో జనవరి పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ శీలం పాల్ మణికుమార్ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ట్రాక్టర్‌పై జెండాను ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించి, పుర వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. సంఘ పెద్దలు పప్పుల ఆదాము, కనపర్తి వినోద్ కుమార్, కనుమూరి సంసోను, సంఘస్తులు పాల్గొన్నారు.

'శ్రీనివాస కల్యాణం'పై బుర్రకథ ప్రదర్శన



తెనాలిటౌన్: పట్టణంలోని కొశిరాజా పార్కులోని సీనియర్ సిటిజన్స్ హాలులో శ్రీ కళారంజని ఆధ్వర్యాన శ్రీనివాస కల్యాణంపై బుర్రకథ ప్రదర్శన ఆదివారం నిర్వహించారు. కళారంజని అధ్యక్షుడు డాక్టర్ కేఎస్ఎల్ పద్మావతి అధ్యక్షత వహించి, మాట్లాడారు. ప్రాచీన జానపద కళా రూపాలలో ఒకటైన బుర్రకథ ప్రజలు హృదయాలకు చేరువైందన్నారు. భాగవతారిణి, నాట్యమయూరి వి.భానుమతి, వాక్చాతుర అమృతవల్లి ఎ.లక్ష్మీజ్యోతిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. గౌరవాధ్యక్షుడు మన్నవ సత్యనారాయణ , వాకా పేరిరెడ్డి, సందీప్‌కుమార్, ఎన్.హనుమారెడ్డి, పీజే ప్రసూనాంబ, సెక్రటరీ జి.మురళీకృష్ణ, వాకా కరుణ, శ్రీ కళారంజని సభ్యులు పాల్గొన్నారు.

పేదల బియ్యం స్వాధీనం

కర్లపాలెం: ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న (పీడీఎస్) బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు కర్లపాలెం ఎస్‌ఐ శివయ్య ఆదివారం తెలిపారు. వివరాల మేరకు.. పేరలి గ్రామానికి చెందిన మల్లెల బుజ్జి, ఆమె కుమారుడు ప్రమోద్ పెదగొల్లపాలెం పంచాయతీ పరిధిలో రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు.. చేసి ఆటోలో తరలించేందుకు సిద్ధం చేశారు. తమకు అందిన సమాచారం మేరకు సిబ్బందితో దాడిచేసి 560 కేజీల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. బియ్యం తరలిస్తున్న మల్లెల బుజ్జి, మల్లెల ప్రమోద్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గడప గడపలో వెల్లివిరుస్తున్న ఆనందం

రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున



మొసలిపాడులో కరపత్రాన్ని అందజేస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

కొల్లూరు: ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలతో గడప గడపలో ఆనందం వెల్లివిరుస్తోందని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని క్రాప సచివాలయం పరిధి మొసలిపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల రూపంలో చేకూరుస్తున్న లబ్ధిని మంత్రి వివరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కో గృహంలోని లబ్ధిదారులకు ఏఏ పథకాల ద్వారా ఎంత మొత్తంలో నగదు అందినది వారికి వివరించారు. మొసలిపాడు చెరువు కట్ట వెంబడి నివసిస్తున్న స్థానికులకు.. జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు మంజూరైనదీ.. లేనిదీ ఆయన ఆరా తీశారు. లబ్ధిదారులు మంజూరైనట్లు తెలపడంతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకొని.. సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. మంత్రి నాగార్జునకు స్థానికులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ఆదర్శవంతమైన పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో.. సంక్షేమ పథకాల హామీలతో ప్రజలను మభ్యపెట్టి.. ఒక్క దానినీ నెరవేర్చకుండా మోసగించిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.

రానున్న ఎన్నికల్లో తిరిగి అధికారం పొందాలన్న కాంక్షతో టీడీపీ, ఇతర రాజకీయ పార్టీలు చేస్తున్న జిమ్మిక్కులను నమ్మకుండా వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు పొందడానికి ఆస్కారముంటుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చొప్పర సుబ్బారావు, ఎంపీపీ యల్లమాటి మోహన్, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు అమిరిశెట్టి శ్రీధర్, ఇంటూరి ప్రవీణ్, సుగ్గున అశోక్, బావిరెడ్డి వెంకట్రామయ్య, సర్పంచ్‌లు కట్టుపల్లి అనిత, సనక వెంకట్రావు, గుంటూరు నీలాంబరం, వేమూరు ఏఎంసీ చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, గాజుల్లంక సొసైటీ బ్యాంక్ చైర్మన్ తూము నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ పద్మారావు, నాయకులు సూర్యదేవర రామకృష్ణ, కట్టుపల్లి సోమయ్య, గంట శివరంగారావు, శింగం కృష్ణ ప్రసాద్, సుబ్బారావు, చిలక ప్రకాశం, కూచిపూడి మోషే, ఉప్పు శ్రీనివాసరావు, మేకతోటి ఏలియ్య, యడ్ల పెదబాబు, తోట శ్రీను, కనపర్తి మోహన్, చందోలు డేవిడ్ విజయకుమార్, కోగంటి లవకుమార్, దున్నా మేరీసుబాబు, తహసీల్దార్ ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఐ.సత్యనారాయణరావు పాల్గొన్నారు.

సచివాలయాలు దోహదం..

అమర్తలూరు(వేమూరు): సంక్షేమ పథకాలు అమలుకు గ్రామ సచివాలయాలు దోహదపడుతున్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. అమర్తలూరు మండల కేంద్రంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రెండు గ్రామ సచివాలయాలు ప్రారంభించారు. గ్రామ సచివాలయాల ద్వారా అవినీతి లేకుండా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. రబీ సీజనలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం ఎరువులు అందజేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాపర్ల నరేంద్ర, చందోలు డేవిడ్ విజయకుమార్, బొల్లిముంత ఏడుకొండలు, అరమండ మాణిక్యం, సర్పంచ్ దేవరకొండ రాము, ఎంపీటీసీలు రాపర్ల వల్లీక రాణి, కూచిపూడి సుమలత, చదలవాడ రమేష్, బర్మా ప్రవీణ్ కుమార్, పోతర్లంక సురేష్, కొండముది భాస్కర్, నూతక్కి శంకర్, షేక్ హుస్సేన్, అంబటి రామోహనరావు, మానుకొండ దానియేలు తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు రాజ్యాంగ వెలుగునిచ్చిన అంబేడ్కర్

మంత్రి మేరుగ నాగార్జున



మొసలిపాడులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి మేరుగ

కొల్లూరు: వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగం ద్వారా వెలుగులు పంచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఆదివారం మండలంలోని మొసలిపాడులో రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, క్షీరాభిషేకం చేశారు. పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేటి యువత అంబేడ్కర్ బావజాలాన్ని వంటపట్టించుకుని.. ఆయన అడుగుజాడల్లో నడిచినట్లయితే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. వెనుకబాటు తనం అంతమొందాలంటే ప్రతి ఒక్కరూ విద్యావంతులుగా ఎదగడమే ఏకైక మార్గమన్నారు. నిరంతరం అంబేడ్కర్ మాటలను దృష్టిలో ఉంచుకుని తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా విజయవాడలో ఏర్పాటు చేస్తున్న అంబేడ్కర్ స్మృతివనం పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చొప్పర సుబ్బారావు, ఎంపీపీ యల్లమాటి మోహన్, కొల్లూరు వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, సర్పంచ్‌లు కట్టుపల్లి అనిత, సనక వెంకట్రావు, గుంటూరు నీలాంబరం, ఎంపీటీసీ ఇంటూరి ప్రవీణ్, సుగ్గున అశోక్, అమిరిశెట్టి శ్రీధర్, నాయకులు సూర్యదేవర రామకృష్ణ, కట్టుపల్లి సోమయ్య, శేరు శ్రీను, కోగంటి లవకుమార్, చందోలు డేవిడ్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జయలక్ష్మికి మంత్రి నాగార్జున నివాళి

తెనాలి: వైఎస్సార్ సీపీ యువజన విభాగం గుంటూరు జిల్లా అధ్యక్షుడు బూరెల దుర్గాప్రసాద్‌కు ఇటీవల మాతృవియోగం కలిగిన విషయం విదితమే. దుర్గా ప్రసాదు తల్లి జయలక్ష్మి సంస్మరణను ఆదివారం పట్టణంలోని నాజరుపేట మల్లాదివారి వీధిలో నిర్వహించారు. రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున కార్యక్రమానికి విచ్చేసి, జయలక్ష్మి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. వీరితో వేమూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ బొల్లిముంత ఏడుకొండలు ఉన్నారు. అంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జయలక్ష్మి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. వైసీపీ నాయకులు కత్తెర సురేష్ బాబు, తెనాలి ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, పార్టీ కొల్లిపర అధ్యక్షుడు ఆరిగ చంద్రారెడ్డి, పార్టీ నేతలు కఠారి హరీష్, బండ్లమూడి భాస్కరరావు, కొలకలూరి నాగేశ్వరరావు, సిరికృష్ణ, శానంపూడి రఘురామిరెడ్డి, అవుతు నగేష్‌రెడ్డి, రాంబాబు, హరిదాసు గౌరీశంకర్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్, తదితరులు జయలక్ష్మికి నివాళులర్పించారు.

31న భగవద్గీత కంఠస్థ పోటీలు

రేపల్లె: మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యాన పట్టణంలోని శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో ఈ నెల 31న ఉదయం 8 గంటలకు విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించనున్నట్లు ఎంసీఏ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు తెలిపారు. స్థానిక ఎంసీఏ హాలులో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పూర్తి వివరాలకు ఎంసీఏ కార్యాలయంలోగాని, 99511 35321 నంబరుకు సంప్రదించాలన్నారు.

మహిళలకు ఉపాధి కల్పనపై శిక్షణ..

ఎంసీఏ, ఎలిఫ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నుంచి పట్టణంలోని శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో మహిళలకు నైపుణ్యం, ఉపాధి కల్పన అవకాశాలను శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫ్యాషన్ డిజైనింగ్, కుట్లు, అల్లికలు, ఫుడ్ ప్రాసెసింగ్, చిరుధాన్యాల తయారీ, చేపల వంటకాలు, వెజ్, నాన్ వెజ్ పచ్చళ్లు, జనపనారతో జూట్ బ్యాగ్‌ల తయారీ తదితర అంశాలపై మహిళలకు శిక్షణనివ్వటం జరుగుతుందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్‌లు అందజేయనున్నట్లు వెల్లడించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

వెల్లటూరు(భట్టిప్రోలు): మండలంలోని వెల్లటూరుకు చెందిన బాపట్ల కిరణ్‌కుమార్ కాలేయ వ్యాధితో బాధపడుతుండటంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన రూ.10 వేల చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు ఆదివారం సర్పంచ్ చౌటూరి లక్ష్మి అందచేశారు. పంచాయతీ కార్యదర్శి ఎ.రామ్‌కుమార్, ఉప సర్పంచ్ బొజ్జా రవి, ఎంపీటీసీ ధారావత్ కుమారీ భాయి తదితరులున్నారు.

అగ్నికి పూరిల్లు ఆహుతి



ఇంటితోపాటు దగ్ధమైన పిండి మర యంత్రం

కొల్లూరు: అగ్ని ప్రమాదంలో ఓ పూరిల్లు దగ్ధమైన ఘటన మండల పరిధిలోని గాజుల్లంకలో చోటుచేసుకుంది. బాధితులు, రెవెన్యూ సిబ్బంది వివరాల మేరకు.. చందనం రాంబాబు అనే వ్యక్తి తన పూరింట్లోనే పిండి మర యంత్రం పెట్టుకుని జీవన సాగిస్తున్నాడు. శనివారం రాత్రి ఇంట్లోని వ్యక్తులందరూ.. సమీప బంధువుల ఇంటికి వెళ్లారు. ఈ సమయంలో ఇంటి నుంచి మంటలు రావడంతో.. గమనించిన స్థానికులు వారికి సమాచారం అందించారు. మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ.. పూరిల్లు పూర్తిగా కాలిపోయింది. అగ్ని ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తెలుస్తోంది. ఇంటిలోని బీరువాలో ఉంచిన నాలుగు సవర్ల బంగారు ఆభరణాలతోపాటు, రూ.లక్ష నగదు, సామగ్రి మంటల్లో కాలిబూడిదయ్యాయని బాధితుడు వాపోయాడు. సుమారు రూ. 5 లక్షల నష్టం వాటిల్లినట్లు రెవెన్యూ అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. సర్పంచ్ సనక వెంకట్రావు బాధితులకు రూ. 5 వేలు నగదు సాయం అందించారు.

చిత్ర పరిశ్రమలో.. వేటూరి ఓ ప్రభంజనం



వేటూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టరు శ్రీనివాస్

బాపట్ల: తెలుగు చలనచిత్ర గీత రచనలో వేటూరి సుందర రామమూర్తి ఒక కొత్త ప్రభంజనాన్ని సృష్టించారని వైద్యవిద్వాన్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్ పేర్కొన్నారు. వేటూరి 87వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టరు శ్రీనివాస్ మాట్లాడుతూ వేటూరి 6 వేలకు పైచిలుకు పాటలు రచించగా ఎనిమిది నంది అవార్డులు, ఒక జాతీయ పురస్కారం లభించిందని గుర్తు చేశారు. 'కృషి ఉంటే మనుషులు రుషులవుతారు..' వంటి అద్భుత గీతాలతో పాటు 'అమ్మ నీ... కమ్మ నీదెబ్బ..' 'ఆకు చాటు పిందె తడిచే', 'ఆరేసుకోబోయి పారేసుకున్నాను'.. అంటూ శృంగార గీతాలను రచించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ భారతీ అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ, ఆదం షఫీ, మాల్యాద్రిరావు, ఎస్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బండ్లమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

చందోలు(పిట్టలవానిపాలెం): చందోలులోని శ్రీ బగళాముఖి బండ్లమ్మ అమ్మవారి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పసుపు, కుంకుమలతో అర్చనలు, అభిషేకాలు జరిపించారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పొంగించి, అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ మాఘ మాసం ఆదివారం కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మోదుగుల ప్రభాకర్‌రెడ్డి, ఈఓ జి.నరసింహమూర్తి, ఆలయ వంశపారంపర్య అర్చకులు కుంచల బుజ్జారెడ్డి, నరసారెడ్డి పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీస్తున్న టాలెంట్ టెస్ట్‌లు

నగరం: విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు టాలెంట్ టెస్ట్‌లు దోహదపడుతాయని స్థానిక ఎస్వీఆర్ఎం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్యచౌదరి చెప్పారు. కళాశాలలో ఆదివారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను బుచ్చియ్య చౌదరి అవిష్కరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టెస్ట్‌కు 700 మంది హాజరయ్యారని తెలిపారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.5,వేలు, రూ.3వేలు, రూ.2వేలు నగదు బహుమతులతో పాటు 20 మందికి కన్సోలేషన్ బహుమతి రూ.500 నగదును అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పూషడపు వెంకటనారయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధనరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

నేత కార్మికులకు 15శాతం మజూరీ వేతనం పెంపు

చెరుకుపల్లి: ఆరుంబాక చేనేత సహకార సంఘ సొసైటీలో నేత కార్మికులకు మజూరీ వేతనం పెంచుతున్నట్లు ఆ సొసైటీ అధ్యక్షుడు దివి రాంబాబు తెలిపారు. మండలంలోని ఆరుంబాక చేనేత సహకార సంఘ పాలక వర్గం సమావేశం ఆదివారం నిర్వహించారు. సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. పెరుగుతున్న నిత్యావసర ధరల దృష్ట్యా సహకార సంఘంలో నేత కార్మికులకు ఫిబ్రవరి నుంచి గతంలో ఇచ్చిన మజూరీ కంటే 15 శాతం పెంచుతూ సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని నేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు కందుల రామమోహన్‌రావు, పాలక వర్గ సభ్యులు కొతరపు వెంకట సుబ్బారావు, పంచుమర్తి రత్తయ్య, దివి వెంకట శ్రీమన్నారయణ తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



రేపల్లె రూరల్: పట్టణంలో ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1981–84 విద్యా సంవత్సరాలలో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. విద్యార్థులు తాము చదువుకునే రోజుల్లో గడిపిన సరదా సన్నివేశాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోహిద్దీన్, కొత్తమాసు ప్రసాద్, బంగారం శ్రీను, పీవీ రమణ, బసవ లింగయ్య, నాగరాజు, అనిల్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి తైక్వాండోలో.. విద్యార్థికి బంగారు పతకం

తెనాలిఅర్బన్: జూనియర్ నేషనల్ తైక్వాండో చాంపియన్ షిప్ పోటీల్లో తెనాలి రైల్వే స్టేషన్ రోడ్డులోని వైష్ణవి జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ చదువుతున్న విద్యార్థిని శైలజ ప్రథమ స్థానంలో నిలిచి, బంగారు పతకం సాధించింది. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ పాటిబండ్ల శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. శనివారం బెంగళూరులో పోటీలు జరిగినట్లు ఆయన చెప్పారు. శైలజను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి



కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల అర్బన్: పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థికాభివృద్ధే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. మండలంలోని కంకటపాలెం గ్రామ పంచాయతీ యాదవపాలెం ఎస్సీ కాలనీలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే..కర పత్రాలను ఇంటింటికీ తిరిగి అందజేశారు. అన్ని వర్గాల ఆర్థికాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ తీసుకుంటున్న నిర్ణయాలను ఆయన వివరించారు. కులాలు, మతాలు, వర్గాలు, రాజకీయాలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయలేదన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య, రోడ్లు, డ్రెయినేజీ, ఇళ్ల పట్టాలు, పింఛన్లు తదితర సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అర్హత ఉన్నా.. పథకాల ఫలాలను పొందలేని వారి వివరాలు సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు సేకరించి సత్వర న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, గని కృష్ణమూర్తి వడ్డిముక్కల డేవిడ్, సర్పంచ్ అన్నమ్మ, పంచాయతీ సెక్రటరీ కరిముల్లా సచివాలయం సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

బాపట్ల ఐటీసీ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి



పెదపులుగువారిపాలెం గ్రామస్తులకు అవగాహన కల్పించిన అధికారులు

పెదపులుగువారిపాలెం(కర్లపాలెం): ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు, ప్రజలు సిద్ధంగా ఉండాలని బాపట్ల ఐటీసీ ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరెడ్డి తెలిపారు. కర్లపాలెం మండలంలోని పెదపులుగవారిపాలెంలో ఆదివారం ఏపీ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ, ఎస్‌డీఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజలు పశువుల ప్రాణాలను కాపాడుకోవటం, ఆస్తులను భద్రపరుచుకోవటం, ఆహార పదార్థాలు, తాగునీటిని సమకూర్చుకోవడం, అగ్ని ప్రమాదంలో, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించుకోవడం వంటి అంశాలపై ఆపద మిత్రలకు శిక్షణ ఇచ్చి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐటీసీ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలైన తుపానులు, వరదలు, సునామీలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అధికారులు, ఆపద మిత్రలు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి ఉందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు.. వారికి కావాల్సిన ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని చెప్పారు. నష్ట పరిహారం పొందాలంటే రైతులు సాగు చేసే పంటలు ఈ–క్రాప్ బుకింగ్ చేసి ఉండాలని, ఈకేవైసీ చేయించుకోవాలని చెప్పారు. నీటిలో మునిగిపోయే వారిని ఎలా రక్షించుకోవాలో గ్రామ సమీపంలో ఉన్న శాంప్ డ్రెయిన్‌లో ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది డెమో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అక్కల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ పులుగు సుబ్బారెడ్డి, ఫైర్ అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ, బాపట్ల ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎస్‌డీఆర్‌ఎఫ్ ఎస్‌ఐ రఘుబాబు, వలంటీర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా సాధించేవరకు ఉద్యమిస్తాం

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి



బస్సు యాత్రలో మాట్లాడుతున్న రమాదేవి

బాపట్ల: ప్రత్యేకహోదా సాధించే వరకు ఉద్యమిస్తామని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు చేపట్టిన బస్సు యాత్ర బాపట్లకు ఆదివారం చేరుకుంది. స్థానిక పాత బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రమాదేవి మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా సాధించుకుంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల్లో కేంద్రం వాటా పెరుగుతుందన్నారు. దీంతో రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తస్నీరు సింగరకొండ, జాన్సన్ బాబు, సుభానీ, లెనిన్‌బాబు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు.

వేడుకగా.. భావనారుషి స్వామి నగరోత్సవం

అద్దేపల్లి(భట్టిప్రోలు): మండలంలోని అద్దేపల్లి తిరువీధుల వారి శ్రీ సీతారామ మందిర ప్రాంగణంలో శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం స్వామి వారికి నగరోత్సవం నిర్వహించారు. తిరువీధుల కాళిదాసు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం సమారాధన జరిగింది. రాత్రి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమం ఆకట్టుకుంది. శనివారం రాత్రి స్వామి వారి కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. తిరువీధుల సాంబశివరావు, వెంకట లక్ష్మి సుధారాణి దంపతులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామవారిని దర్శించుకొన్నారు.